# లౌని పిటీ యూ!

## మాచిరాజు కామేశ్వరరావు

డియర్ సుజీ.

నువ్వులేని ఈ పదిరోజులూ నా అవస్థలు వర్ణించడానికి కనీసం పదివేల తెల్లకాగితాలు కావలసివుంటాయి కాగితం పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలసృష్టా? ఆ ప్రయత్నం విరమించుకుంటున్నాను నువ్వు మరో ఇరవై రోజుల్లో వచ్చేస్తావుగా వర్ణిస్తూ నటిస్తూ పీకు తెలియచేబుతానులే।

ఓకో శుభవార్త

ఇక్కడున్నన్నాళ్ళూ రోజూ నువ్వు మన ఇంటిపీ. ఆఇంట్లోకి ప్రవేశపెట్టిన నన్ను చెడ తిట్టేదానివి। ఇప్పుడా కష్టంలేదు. ఇల్లు మార్చాను నేను వందరూపాయలకి మన సామాను పాక్ అయింది. మరో వందకి ఈ ఇల్లు దొరికింది. నేనిక ఆపాక్‌లని విప్పలేదు

నేను రెండు అడుగులు వేయకముందే ఎవరో "ఏమండీ" అని పిలిచినట్లనిపించింది.

నేను ఆగి వెనక్కి తిరిగాను

పక్కవాటా గుమ్మంలో ఆమె।

ఆమెను నేను ఈరెండురోజులుగా చూస్తున్నాను తెల్లగా పిండిబొమ్మలా వుంటుంది. నయను ముఖ్యమైంచకపోయినా రోషిదానిలా సీరసంగావుంటుంది ఎప్పుడూ ఏదోపనిచేసుకుంటూవుంటుంది

"నన్నే పిలిచారా," పిలిచింది నన్నోకాదో అని నా అనుమానం.

ఆమె అవునన్నట్లుగా తలఆడించింది.

నేను నాలుగుఅడుగులు ఆవైపుకు వేశాను;

"మీరు బజారులోకేనా వెళుతూంట?"

"అవును"

రూపాయిల నోటును పైజేబులో పెట్టుకుని ముందుకునడిచాను

నేను వుత్తరంపోస్ట్‌చేసి బృందావన్‌లో సాపాటుముగించుకుని. చిన్నగా నాంపల్లినడిచి వచ్చి. బేకరీలో మోడరన్‌బ్రెడ్ కొనుక్కుని బస్‌ఎక్కాను

ఇల్లుచేరేసరికి ఎనిమిదిన్నర దాటింది.

ఆమె గుమ్మంలోనే నిలబడివుంది-అదే భంగిమ!

"అరె మీరు ఇక్కడే ఉన్నారేం? అసలే చలిగాలి వీస్తోంది మీరు ఆయనదగ్గర వుంటలేక పోయారా? నేను లోపలికివచ్చి బ్రెడ్ ఇచ్చేవాడినిగా" బ్రెడ్. చిల్లర ఆమెచేతికిస్తూ నొచ్చుకుంటూ అన్నాను

**కాస్సేపటికి పక్కవాటాలోంచి సన్నగా ఆమె రోదిస్తున్న శబ్దం అయింది. నోట్లో గుడ్డకుక్కుకుని ఆమె బలవంతాన దుఃఖాన్ని నిగ్రహించుకుంటున్నట్లుంది. వెక్కిళ్ళు అస్పష్టంగా వినిపిస్తున్నాయి నాకు కొత్తఇంటికి వచ్చానన్న ఆనందం ఆవిరిలా మాయం అయిపోతోంది.**

హోటల్ భోజనమేకదా। నువ్వు వచ్చేదాకా ఈఇల్లు సర్దబడదు ఈ అరణ్యవాసంతప్పదు.

బాబిగాడు మీ అక్కయ్యపిల్లల పీపులుచిట్లగొడుతున్నట్లుగా కలలువస్తున్నాయి వాడికి నా ముద్దులు (అసూయవద్దు)

వెంటనే జవాబువ్రాయి

—నీపాలిటి దేవుడు

పూర్తిచేసిన వుత్తరం మరోసారి చదువుకుని. కవరులో పెట్టి కవరు అతికించాను

టైమ్‌చూస్తే ఏడవుతుంది. ఆబిడ్స్ జి.పి.ఓలో వుత్తరంపోస్ట్‌చేసి. బృందావన్‌లో భోజనంకానిచ్చి ఇల్లుచేరవచ్చు.

బట్టలుమార్చుకుని. కవరుచేతిలో పట్టుకుని ఇవతలకువచ్చి తలుపు తాళంవేసాను

ఆమె క్షణంపాటు నిశ్శబ్దంగా ఊరుకుంది

ఆమె ఏదో అడగడానికి మొహమాటపడుతున్నట్లుగా అర్థంఅయిపోయింది

"బజారునుంచి ఏమైనాకావాలా?"

ఆమె చేతిలోవున్న రెండురూపాయల నోటును నాకందిస్తూ "ఏమీ అనుకోకపోతే బ్రెడ్ తీసుకువస్తారా? ఆయనకి ఒంట్లో ఏమీ బాగాలేదు।" ప్రాధేయపడుతూ అడిగింది.

పాపం ఆఇంట్లో భార్యాభర్తలే వున్నట్లున్నారు ఎవరూ తోడులేరు అనారోగ్య సమయాలో మానసికంగా ధైర్యంచెప్పడానికి పెద్దదిక్కు. బజారుపనులుచేయడానికి చిన్నదిక్కు వుండాలంటారు


"తప్పకుండా తీసుకువస్తాను" నేను రెండు

"ఆ ప్రమాదం జరగకూడదనే నేనిక్కడ నిలబడ్డాను?" ఆమెమాటలు నాకు బోధపడలేదు

"ఆయనకి తగని అనుమానం మీతో బ్రెడ్ తెప్పించానని తెలిస్తే మనిద్దరికీ ఏదో సంబంధం ఉందని. అది ఒప్పుకోమంటూ నా ప్రాణాలు తీస్తారు. బ్రెడ్ ఎవరో కుర్రాడితో తెప్పించానని అబద్ధంచెప్పాలి ఆయిన లేస్తారేమో। వెళతాను మీసహాయానికి థాంక్స్।"

ప్రాణంలేని బొమ్మలా లోపలికి వెళ్ళిపోయింది ఆమె

నేను పెద్ద షాక్ తిన్నాను లోకంలో ఇటువంటి మనుషులుకూడా ఉంటారా? ఆమెమీద నాకు జాలి పొంగుకువచ్చింది. ఈ పవిత్ర



భారతంలో ఇటువంటి మూగప్రాణులు ఇంకా ఎన్ని లక్షలు ఉన్నాయో!

పాడయిపోయిన మనసుతో లోపలికివచ్చి పడుకున్నాను నిద్రపట్టేదాకా ఆమెను గురించిన ఆలోచనలే.

* * *

మర్నాడు సాయంత్రం ఆఫీసునుంచి వస్తూవుంటే ఆమె వీధిలో నిలబడి బత్తాయిలు కొంటోంది

నన్ను చూసి జీవంలేనినవ్వు ఒకటినవ్వింది

“ఎలా ఉంది ఆయనకి?” అడగక తప్పలేదు నాకు

“కొద్దిగానయం” పళ్ళవాడికి డబ్బులీయడంతో వాడు వెళ్ళిపోయాడు.

“మందు ఏమయినా ఇచ్చారా?”

లేదన్నట్లుగా తల ఆడించింది

“అదేం? ఆశ్చర్యంగా అడిగాను.

“ఇదివరలో ఎప్పుడో జ్వరం వచ్చినప్పుడు మందు ఇవ్వబోతే మందు ఇస్తున్నావా విషం ఇస్తున్నావా అంటూ నా దవడ వాయగొట్టారు అప్పటినుంచీ ఆ ధైర్యం చేయలేకపోతున్నాను” గోతుల్లావున్న ఆమె కళ్ళల్లోంచి జలజల నీళ్ళు జారిపడ్డాయి

ఆమె మాసిపోయివున్న పాతచీర కొంగుతో కళ్ళు తుడుచుకుని. “ఆయనముందు ఏడ్చినా తప్పే! ఏం నేనుచచ్చానా అంటూ క్రిందకూర్చున్న నా డొక్కలో తంతారు ఈ దుః

దాన్ని ఉంగలేను-కక్కలేను నాలో నేను దుక్కపోతాను" ఆమె హృదయంలో కరుడు కట్టిన బాధ కన్నీళ్ళరూపంలో వెలికివస్తోంది

నాకా మొగుడిగొంతు నులిమి చంపేయా లనిపించింది

నేను నేమ్ బోర్డ్ మీద అంటించిన పేరు చూశాను "మధురనాథ్" ట పేరులో వున్న మాధుర్యం మనిషిలో ఏది? మనిషికి నలువెలా విషం అని పెద్దలు ఎందుకన్నారో నాకు బోధపడు తోంది మనిషి కాళ్ళతో తన్నగలడు చేతులతో బాదగొట్టగలడు నోటితో మాటలనే శూలాలతో పొడవగలడు

ఆమెను ఎలా ఊరడించాలో ఏమని ఊర డించాలో నాకు తెలియదు

ఆమె నిశ్శబ్దంగా లోపలికి వెళ్ళగానే నేనూ ఇంట్లోకి వచ్చేశాను

కాసేపటికి పక్కవాటాలోంచి సన్నగా ఆమె రోదిస్తున్న శబ్దం అయింది నోట్లో గుడ్డ కుక్కుకుని ఆమె బలవంతాన దుఃఖాన్ని నిగ్రహించుకుంటున్నట్లుంది వెక్కిళ్ళు అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

నాకు కొత్తఇంటికి వచ్చానన్న ఆనందం ఆవిరిలా మాయం అయిపోతోంది పక్క వాటా కుటుంబం గొడవతో మనసు పాడవు తోంది.

* * *

ఆరోజు ఆదివారం మార్నింగ్ షోకి వెళ దాం అనుకుని తొందరగా తెములి బయటకి వచ్చాను

ఆమె గోడమీదుగా తొట్టెలోవున్న గులాబీ చెట్టును చూస్తోంది నేను చూడనేలేదు — ఆ మొక్కకి అందమైన పసుపుపచ్చని గులాబీ పువ్వువుంది

"కోసి ఇమ్మంటారా?" అడిగాను.

తదేకంగా పువ్వునేచూస్తున్న ఆమె ఉలిక్కి పడి నావైపుకి తిరిగింది "ఏం చేసుకోను దాన్ని?" విరక్తిగా నవ్వింది

పువ్వును ఏంచేసుకోవాలో ఆడవాళ్ళకి ప్రత్యేకంగా చెప్పాలా?" విచిత్రంగా అడి గాను నేను.

"నాలాంటి ఆడదానికి అందరికీ ఉన్న అదృష్టం, సౌభాగ్యం ఉండవు పువ్వులు భర్త లేనివారికి నిషిద్ధం అంది ఈ సంఘం! మా ఆయన పెళ్ళిజరిగిన రోజునుంచే పువ్వు లని నాకు దూరంచేశారు ఆయన వుద్దేశ్యంలో పువ్వులు భోగంవాళ్ళకోసమే పూస్తున్నాయి ఆ సంగతి తెలియనినేను పెళ్ళయినరోజు తలనిండుగా మల్లెలు పెట్టుకున్నాను ఆయన ఆ దండని విసిరికొడుతూ. ఈ భోగం వేషా లేమిటి నాకు చిరాకు మరోసారి ఈ వెలికి వేషాలు వేయకు!" అన్నారు కోపంగా ఆ రోజునుంచి పువ్వులని కేవలంచూసి ఆనంది స్తున్నాను! ఆమె ఎటో చూస్తూ చిన్నగాఅంది

"పూజకి పూవులు పనికివస్తాయిగా?" అన్నాను నేను

"దేవుడిని నమ్మినవాడికి పూజలు భర్త నాస్తికుడయితే భార్యకి నోములు పూజలు ఎలా సాధ్యం?" లోపలినుంచి భర్త దగ్గు వినిపించడంతో ఆమె లోపలికి వెళ్ళిపోయింది

ఆరోజు సినిమాలో మొగుడూ పెళ్ళాల మధ్య గొడవలే కథావస్తువు పక్కింటివాళ్ళ సంసారగొడవలో బుర్ర వేడెక్కివున్న నాకు ఆ సినిమా పరమ పిసుగ్గా అనిపించింది.



### చూడలేను

ఓ సైకియాట్రిస్ట్ రోగిని అనేక విధా లుగా ప్రశ్నిస్తున్నాడు.

"నీచెవి ఓటికో పేస్తే ఏమవుతుంది?"

"చాలా దురదృష్టకరం"

"రెండు చెవులూ కోసేస్తే?"

"నేను దేన్నీ చూడలేను"

"ఎందుకని?"

"రెండు చెవులూ లేకపోతే నా కళ్ళ జోడు ఎలానిలుస్తుంది?" అన్నాడు రోగి.

—వి. శ్రీనివాసమూర్తి (హైద్రాబాదు)

* * *

మర్నాడు నేను ఆఫీసుకు వెళ్ళడానికి ఇవ తలకి వచ్చినప్పుడు పక్కింటి అరుగుమీద అతను కనిపించాడు మనిషికి ముప్పైరెండేళ్ళకి మించి వుండవు అందంగా అమాయకంగా ఉన్నాడు మనిషి ఇంకా సరసంగానే ఉన్నట్లు న్నాడు.

అరుగుమీద తిరుగుతూన్న అతను నా కంటికి మేకతల ముఖాన తగిలించుకుని తిరుగు తూన్న తోడేలులా కనిపించాడు.

* * *

ఆ సాయంత్రం నేను ఆఫీసునుంచి బయట పడి కంట్రోల్ రూమ్ దగ్గిర బస్సుకోసం నిలబడి నప్పుడు-అక్కడే అతను-మధురనాథ్ కని పించాడు నన్నుచూసి పలకరింపుగా నవ్వాడు.

నేను ఆశ్చర్యపోయాను అంతకు ముందు నేను అతనితో మాట్లాడనేలేదు


"మీరేకదూ మా పక్క ఇంటిలోకి వచ్చిన రావుగారు-అయామ్ మధురనాథ్" కరచాలనం చేస్తూ అన్నాడతను

"గ్లాడ్ టు మీట్ యూ!" అప్రయత్నంగా అనేసాను.

అతను ఎంతో మర్యాదగా మరెంతో మంచి వాడిలా కనిపిస్తున్నాడు

"మీకేమీ అభ్యంతరంలేకపోతే అరగంట సేపు పబ్లిక్ గార్డెన్ లో కూర్చుని వెళదాంసార్!" చనువుగా అన్నాడతను

నాకు పనేమిలేదు ఏకంగా హోటల్ లో భోజనంచేసే ఇంటికి వెళ్ళొచ్చు.





## చోద్యం ?

డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌కి వెళ్ళాడు దామోదరం. ఓ చుట్టలకట్ట కొన్నాడు. తాపీగా ఓచుట్ట వెలిగించబోయాడు

"ఇక్కడ పొగతాగకూడదు. బోర్డు చూడలేదా ?" అంది సేల్స్‌గర్ల్.

"చుట్టలు అమ్ముతారు, చుట్టకాల్చనీరు ఇదేం చోద్యం?" అన్నాడు దామోదరం.

"దాందేముంది. మేం స్నానానికి తువ్వాళ్ళు అమ్ముతాం...." అం దా అమ్మాయి

– వి. శ్రీనివాసమూర్తి (హైద్రాబాదు)

ఇద్దరం పబ్లిక్‌గార్డన్‌లోకివెళ్ళి, జనానికి కొద్ది దూరంలోగడ్డిలో కూలబడ్డాం.

పబ్లిక్‌గార్డెన్‌లో "అక్బర్ రూపవాణి నడుస్తూంది రంగురంగుల లైట్లతోటి. రకరకాల మనుషులతోటి కొత్త అందాలు చిందిస్తోంది పబ్లిక్‌గార్డెన్!

కాస్సేపు దూరంగా నడుస్తూన్న మనుషులని చూస్తూ కూర్చున్న మధురనాథ్ హఠాత్తుగా, "మీతో జానకి మాట్లాడింది కదూ!" అన్నాడు.

నాకు క్షణంపాటు జానకి ఎవరో బోధపడ లేదు.

"అదే-నా శ్రీమతి" మళ్ళీ అన్నాడు అతను.

అప్పుడే పీడికి అనుమానం ప్రారంభం అయిందన్నమాట! తీయగా మాట్లాడుతూ తూపీలాగడానికి ప్రయత్నిస్తున్నాడు

ఏమైతే అయిందని మాట్లాడిందన్నట్లుగా తల ఆడించాను

"నిజానికి మీకు నా కథంతా చెప్పాల్సిన అవసరం లేదనుకోండి. అయితే మీరు సంస్కారవంతులుగా, స్నేహం చేయదగ్గ వ్యక్తిగా నాకు కనిపించారు అందుకనే ఇప్పటికే జానకి మాటలవల్ల మీకు నా మీద ఏర్పడ్డ దురభిప్రాయాన్ని చెరుపుకుందామనే ఆశతో ఇదంతా చెబుతున్నాను!" అతనిచూపుఎక్కడో శూన్యంలో వుంది

"మీ ముందు ఆ ఇంట్లో ఉన్న వాళ్ళు ఇల్లు ఖాళీ ఎందుకువేసారో మీకు తెలుసా ?"

తెలియదన్నట్టుగా తల అడ్డంగా ఆడించాను

"జానకివల్ల"

నేను శ్రద్ధగా వింటున్నాను

జానకి రోజంతా వాళ్ళింటోనే ఏడుస్తూ గడిపేది. ప్రతి చిన్న విషయం వాళ్ళతో ఫిర్యాదు చేస్తూ వుండేది. ఆమెచెప్పే వాటిలో తొంభై శాతం కల్పితాలు ఆమె ఏడుపులు వినలేకవాళ్ళు ఇల్లు ఖాళీ చేసేశారు. ఆమె చెప్పినవి శ్రద్ధగా విన్నట్లు కనిపిస్తే ఇక ఆమె వదలకుండా రోజంతా అవి ఇవీ కల్పించిచెబుతూ కన్నీళ్ళు కారుస్తూ వుంటుంది. ఆమె ఒక విధంగా ఉన్మాది నా మీద కసి అణువణువునా పేరుకుపోయి వుంది ఆమెలో!"

అతను ఒక క్షణం ఆగాడు.

చిక్కపడుతూన్న చీకటిలో అతని కంఠం భారంగా ధ్వనిస్తోంది

"మీ భార్యకు మీమీద కసా ?" నేను నమ్మలేకపోయాను

"అవును నాచేత బతికుండగానే నరకాన్ని చవి చూపిస్తోంది. చీటికిమాటికి ఏడుస్తుంది ఏడుపు అన్నది ఏడుస్తున్నవారిని. ఎదురుగా వున్నవారిని మానసికంగా తినివేసే భయంకర మైనజబ్బు. నేను కొంచెం ఆలస్యంగా వచ్చానంటే ఎవరితోనో తిరిగి వచ్చానని శోకాలు ఆరంభిస్తుంది. ఉన్నవిలేనివి కల్పించిచెప్పి చుట్టు పక్కలవాళ్ళకి నామీద అసహ్యంపుట్టేలా చేస్తోంది. నేను దేవుడిమీద ప్రమాణంచేసి చెబుతున్నాను–ఈ ఆరేళ్ళల్లో ఏనాడు ఆమెను ఒక దెబ్బవేసి ఎరగను", అతని కళ్ళల్లో నిజాయితీవుంది. అతని మాటల్లో నిజం తొంగి చూస్తోంది.

ఇప్పుడు నాకు అనిపిస్తోంది–మూడురోజుల పరిచయంలో జానకి నాకు తన సంసార గోడు వెలుచాలానే చెప్పింది. భర్తను అతి క్రూరుడిగా చిత్రించింది. నా స్నేహితుడి నోటివెంట దేవుడిమీద ప్రమాణం అనేమాట అప్రయత్నంగా తోసుకు రాదు

"అలాంటి భార్యను ఇంకా మీ దగ్గిరే ఎందుకుంచుకున్నారు ?" అనుకోకుండా అడిగేశాను నేను.

"అదే నా బలహీనత జానకికి తల్లిలేదు తోడబుట్టినవాళ్ళులేరు తండ్రి స్వంత ఊరిలో అగ్రహారంలో వుంటూ, వచ్చిన పెన్షన్ రాళ్ళతో గుట్టుగా బతుకుతున్నాడు జానకి కాపురం వదులుకుని వచ్చిందంటే ఆయన గుండె పగిలి పోతుంది అదీగాక మరో మనిషిని పోషించ గల తాహతు ఆయనకులేదు"

మా ఇద్దరిమధ్య రెండు నిముషాలపాటు నిశ్శబ్దం చోటుచేసుకుంది.

ఆకాశం మెరుస్తోంది ఈదురుగాలి ప్రారంభం అయింది. ఈ పదిరోజులుగా ఎండలు కొంచెంతగ్గి, అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి.


నా మనసును కుమ్మరి పురుగులా ఓ ప్రశ్న దొలుస్తోంది.

లేవబోయేముందు ఉండబట్టలేక అడిగేశాను

"మీ మీద జానకికి కసి ఎందుకు?"

మరోసారి అతని పెదవులు విషాదంగా నవ్వాయి

"అది నా దురదృష్టం జానకిని నాకంటే ముందు ఇండియన్ బాంక్ ఆఫీసర్ కృష్ణమోహన్ అనే అతను చూసుకున్నాడట! పిల్ల నచ్చిందనీ. కనీసం పదివేలు కట్నం ఇస్తే పెళ్ళి చేసుకుంటానని అన్నాడట వాళ్ళ నాన్నకి ఆ తాహతులేదు అయితే కుర్రవాడికి



పిల్ల నచ్చిందని. పదివేలు సంపాదించే ప్రయత్నంలో వున్నాడాయన జానకి తాను ఆఫీసరు భార్యని కాబోతున్నట్లు. తమ ఊరికి దగ్గరలోనే వైజాగ్‌లో పెద్ద ఇంట్లో కాపురం పెట్టబోతున్నట్లు కలలు కంది. ఈ లోపల నేను పెళ్ళి సంబంధాలు చూడడానికి మా బాబాయి దగ్గరకి ఆ వూరు వెళ్ళాను మా బాబాయి ఫ్రెండ్ ఒకడు జానకి తండ్రికి కూడా ఫ్రెండే. అతని బలవంతంవల్ల జానకిని చూశాను. అప్పటో జానకి నాకు నచ్చింది. నాకు కట్నాల మీద ఆశలేదు కట్నం అవసరంలేదని తెలియగానే జానకి తండ్రి సంతోషంగా ఈ పెళ్ళి జరిపించాడు. జానకి ఆఫీసరు భార్యగా భవిష్యత్తును అందంగా ఊహించుకుంది ఒక గుమాస్తా భార్య కావడం ఆమె భరించలేక పోయింది. నేను మధ్యలో విలన్‌లా రాకపోయి వుంటే ఆమె తండ్రి ఎవరి కాళ్ళయినా పట్టుకుని ఆ ఆఫీసర్ కాళ్ళు కడిగి వుండేవాడని ఆమె నమ్మకం అందుకే పెళ్ళయిన మొదటి రోజునుంచీ ఆమె తన సుఖాలన్నీ దూరం చేసిన శత్రువును చూసినట్లు చూస్తోంది నన్ను తమ ఊరు వదిలి ఇంత దూరం రావడంకూడా ఆమెకు బొత్తిగా ఇష్టంలేదు తృప్తిలేని జీవితంలో ఆమె కట్టుకథలతో అందరి సానుభూతి పొందుతూ. నన్ను మానసికంగా హింసించడంలో ఆనందం పొందుతూ. తను కొంతవరకు తృప్తి పడుతోంది." ఇక చెప్పడానికేమీ లేనట్టుగా లేచి నిలబడ్డాడు అతను

కూర్చునివున్న నాకు నిలబడివున్న మధుకర్‌నాథ్ మహోన్నతమైన వ్యక్తిలా కనిపించాడు.

అతనిమీద జాలి వెల్లువలా పొంగింది నాలో. నా జాలి అతనికి ఏ విధంగా మేలు చేయగలదు?

* * *

మర్నాడే కాకినాడకి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ అందుకున్న నా ఆనందానికి అంతులేదు.



## టిక్కెట్?

ట్రెయిన్‌లో టిక్కెట్లు చెక్ చేస్తున్నాడు టి.సి

"నీ టిక్కెట్ ఏది?" అడిగాడు అప్పారావుని


"పోయింది సార్...." అన్నాడు అప్పారావు.

"అలా చెప్పి తప్పించుకోలేవు...." సీరియస్‌గా అన్నాడు టి.సి.

"అలా అయితే మంచి ఉపాయం చెప్పండి...." అన్నాడు అప్పారావు తక్కున.

—జి.సి.పి. దాస్ (గుంటూరు)


రీటా మీ కేశ సంరక్ష



జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, నల్లదనానికీ, దానికదే సాటి. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.




స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

ఇప్పుడు సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది.



పట్టేసింది

ఆనంద్ ఆఫీసుకి ఆలస్యంగావచ్చాడు

"ఇంత ఆలస్యంగా గావడానికి కారణం?" అడిగాడు ఆఫీసరు.

"పడిపోయాను సార్. పట్టేసింది" అన్నాడు ఆనంద్

"ఎక్కడ పడిపోయావు? ఏం పట్టేసింది?" అడిగాడు ఆఫీసర్.

"పక్కమీదపడిపోయాను. నిద్రపట్టేసింది" చెప్పాడు ఆనందం.

-యాస్మిన్ (న్యూ పాల్వంచ)

రెండు సంవత్సరాలుగా ప్రయత్నించగా ఇప్పటికి సానుకూలపడింది

ఇక మజాత కాకినాడనుండి రానవసరం లేదు సామాను సర్దే వుంది సామానుతోసహా కాకినాడ వెళ్ళిపోయి తనని ఆశ్చర్యంలోనూ. ఆనందంలోనూ ముంచేయాలి।

ఈ కొత్త ఇంటికి పదిరోజుల భాగ్యం కోసం ఎందుకు మారానా అనిపిస్తోంది నా.

కేవలం మధుగనాథ్. జానకీలకథవినడం కోసమేనేమో। వాళ్ళ జీవితంలో ఏదయినా మార్పు తేగలిగితే ఈ యింటికి మారిన ప్రయాసకి ఫలితం దక్కినట్లే!

నేను ఆ సాయంత్రమే వెళ్ళిపోతున్నానని తెలుసుకుని జానకి అమితంగా బాధపడింది

"మంచివాళ్ళు పక్క ఇంటిలోకి వచ్చారన్న ఆనందం పదిరోజుల్లోనే అంతరించిపోయింది. ఇంతకీ నాది దురదృష్ట జాతకం: జాయిన్ అవడానికి మికింకా టైం వుంటుందేమో. అప్పుడే వెళ్ళిపోవాలా?" మరో నాలుగు రోజులయినా వుండవచ్చునుకదా అనే బాధ ఆమె మాటల్లో ధ్వనించింది

"టైం వుంటుంది కానీ. రేపటినుంచి మా పిన్ని కొడుకు కృష్ణమోహన్ సంవత్సరీకాలు। వాడు ఇండియన్ బాంక్‌లో ఆఫీసర్. వైజాగ్‌లో చదువుతున్నప్పుడే వాడికి అన్ని వ్యసనాలు వున్నాయి మనిషి పైకి ఎర్రగా బుర్రగా వుంటాడు కానీ బ్రాందీ విస్కీలు లోపల వాడిని పూర్తిగా తినేసాయి క్రితం యేడు తాగి రోడ్డు క్రాస్‌చేస్తూ లారీకింద పడి చచ్చిపోయాడు పెళ్ళయి రెండేళ్ళు అయింది

అంతే। ఆ అమ్మాయినిచూస్తే గుండె తరుక్కుపోతుంది దురదృష్టజాతకురాలు।" జానకి మొహంలో మారుతూన్న రంగులనే గమనిస్తూ అప్పటికప్పుడు కథ అల్లేశాను

జానకి ఈ వార్త వినగానే కుప్పకూలిపోయినదానిలా కనిపించింది మొహంలో కత్తివాటుకు నెత్తురుచుక్క లేదు

వణుకుతున్న ఆమె పెదాలను చూస్తూ. "అదేం. అలా అయిపోయారేం?" అని కంగారుపడుతున్నటుగా అడిగాను.

"అబ్బే! ఏంలేదు ఒంట్లో బాగోలేదు ఏ వూరు వెళ్ళినా మమ్మల్ని మాత్రం మర్చిపోవద్దు నమస్కారం" రెండు చేతులూ జోడించింది జానకి

ఆమె కళ్ళలో కృతజ్ఞతాభావం

ఆ సాయంత్రం గోదావరిలో వస్తూన్న నేను 'జానకి మారుతుంది సినిమాల్లోనూ. కథల్లోనూలా తక్షణమేకాకపోయినా ఈ సంగతి తెలిసిన కొద్దిరోజుల్లోనయినా మారుతుంది. భర్తను మిత్రునిలా చూస్తుంది కృష్ణమోహన్. నువ్వు ఎక్కడో సుఖంగా భార్య బిడ్డలతో ఉండి వుంటావు నేను ఒక కాపురం నిలపడానికి అప్పుడే నీకు తద్దినం పెట్టేశాను ఐ పిటీయూ అనుకున్నాను ❋

